ప్రజాశక్తి

ఆదివారం 9 జూన్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నెల్లూరులో డయేరియా దడ దడలు..!

ఆస్పత్రులో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న దృశ్యం

నెల్లూరు జిల్లాలో డయేరియా కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ముత్తుకూరు మండలం, పైనాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన సంఘటనతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ఇటీవల రెండునెలలు ఎన్నికలు జరగడంతో అధికార యంత్రాంగం మొత్తం ఎన్నికల హడావుడిలో ఉండిపోయారు. ఇప్పుడు అడపా దడపా వర్షాలు పడుతుండడంతో వ్యాధులు బయటపడుతున్నాయి. నెల్లూరు నగరంతో పాటు, జిల్లాలోని అనేక మండలాల్లో అక్కడక్కడా డయేరి కేసులు వస్తున్నాయి. నెల్లూరు నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో శనివారం నాటికి 40 కేసులు వచ్చాయి. అధికారులు మాత్రం తాగునీరు, ఫుడ్ పరీక్షలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి వైద్యసహకారం అందకపోవడంతో పేద ప్రజలు భారీగా ఖర్చు పెడుతున్నారు.

- ◆ఎన్నికల పేరుతో పారిశుధ్యం పాతర
- ◆ఆస్పత్రుల్లో పెరుగుతోన్న కేసులు
- ◆పేదలకు భారీగా ఖర్చులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎన్నికలు సీజన్ కావడంతో అధికారులు పారిశుధ్య విషయం పక్కన పెట్టారు. నిన్న, మొన్నటి వరకు జిల్లా వ్యాపితంగా 42-45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. వారం రోజుల నుంచి జిల్లా వ్యాపితంగా ఓమోస్తరు వర్షాలు కురుస్తు న్నాయి. దీంతో ఒక్కసారిగా వాత వరణంలో భారీగా మార్పులు వస్తున్నాయి. ముత్తు కూరు మండలం, పైనాపురం పంచాయతీ దిబ్బమీద హరిజనవాడ, దేవరదిబ్బ గిరిజన కాలనీలో అంతు పట్టని వ్యాధులతో వాంతులు, విరోచి నాలు వచ్చాయి. స్థానికులు వెంటనే నెల్లూరు నగరంలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స నిమిత్తం చేర్పించారు. శుక్రవారం చికిత్స పొందుతూ కావలి రమణమ్మ (53) మృతి చెందారు. ఈ గ్రామం నుంచి సుమారు 13 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడినట్లు తెలుస్తోంది. వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని చెప్పినా ఉపయోగపడలేదు. చిన్నారిని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యసేవలం దించాలని చెప్పడంతో నగరంలోని కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగున్నా పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలోనే కాకుండా నెల్లూరు నగరంలోని సంతపేట, వెంకటాచలం, టిపి గూడూరు, కావలి, తదితర ప్రాంతాల నుంచి వాంతులు, విరోచనాలతో ఆసు పత్రుల్లో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. అధికారులు మెరుగైన పారిశుధ్యంపై చర్యలు తీసుకోవడం తోపాటు, ఇబ్బంది పడుతోన్న రోగులు సాయం అంది ంచాలని స్థానికులు కోరుతున్నారు...

ఆస్పత్రులో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న అధికారులు

పరీక్షలు నిర్వహించడంతోనే సరి..!

ముత్తుకూరు మండలం, పైనాపురం గ్రామ పరిధిలో జరిగిన వ్యాధులకు సంబందించి జిల్లా వైద్య అదికారులు ప్రత్యేక పరీక్షలు నిర్వహి ంచారు. గ్రామంలో కెమికల్ ఎనాలసీస్ పరీక్షలు చేశారు. కాలుష్యం, మెగ్నిషియం, సల్ఫర్, పరీక్షలు చేయగా అంతా బాగుందని నివేదక ఇచ్చారు. బైలాజికల్ (బ్యాక్టీరియా) పరీక్షలు తీసుకున్న ఆహారంలో బ్యాక్టీరియా ఉందా లేదా అనే పరీక్షలు నిర్వహించగా అది బాగానే ఉందని నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఇక్కడ జరిగిన ఈ సంఘటనకు కారణాలు మాత్రం స్పష్టంగా



నెల్లూరులో డయేరియా దడ దడలు..!

మొదటి పేజీ తరువాయి

స్పష్టంగా తెలియడం లేదు. ఈ ప్రాంతంలోని కొందరు వ్యక్తులు బిరియానీ తీసుకోవడం వల్లే ఇలా జరిగిందని కొందరు అంటుండగా వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా వాంతులు, విరోచనాలు వచ్చాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులు జిల్లా వ్యాపితంగా వస్తుండడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంటుంది. వాంతులు, విరోచనాలు వచ్చిన వ్యక్తుల్లో కిడ్నీ సమస్యలు కనిపిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి ప్రత్యేక సమయంలో ప్రభుత్వం రోగులకు చేయూత ఇవ్వాలని సిపిఎం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చనిపోయిన రమణమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

ఎంఎల్‌ఎలకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల్లో గెలుపొందిన పలువురు ఎంఎల్‌ఎలను కమ్యూనిటి పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. శనివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య ఆధ్వర్యంలో రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డిప్రశాంత్‌రెడ్డిలను వారి వారి నివాసాలల్లో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పీ.హెచ్.పి నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాసు పాల్గొన్నారు.

నీట్,యుజి ఫలితాలలో..

'ఆకాష్' విద్యార్థుల విజయకేతనం

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

నీట్, యుజి 2024 పరీక్షల్లో నగరానికి చెందిన విద్యార్థి పడాల సుహాస్ 720 మార్కులకు గాను 715 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 162వ ర్యాంకును సాధించి నగరంలో టాపర్‌గా నిలిచారని ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్‌ఎల్) చీఫ్ అకడమిక్ , బిజినెస్ హెడ్ శ్రీ ధీరజ్ కుమార్ మిశ్రా పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీస్ సెంటర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు ఆయన మాట్లా డుతూ పడాల సుహాస్ అసా ధారణమైన ప్రదర్శన, అంకితభావం, కృషి, పట్టుదలతో ఏఈఎస్-ఎల్ యొక్క సమగ్ర కోచింగ్ ప్రోగ్రామ్ సహకారంతో అత్యంత ప్రతిభను కనపరిచారన్నారు. సుహాస్ సాధించిన ఘనత జిల్లాకు ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందన్నారు. పడాల సుహాస్ నీట్ కోసం సిద్ధం కావడానికి ఏఈఎస్ఎల్ యొక్క తరగతి గది ప్రోగ్రామ్‌లో నమోదు చేసుకున్నాడు, ప్రపంచవ్యాప్తంగా అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలలో నీట్ ప్రధానమైందన్నారు. తన అద్భుతమైన విజయానికి కాన్సెప్ట్‌ల పట్ల మెరుగైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన అధ్యయన షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటించడం వల్లనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఏఈ ఎస్-ఎల్ కంటెంట్ కోచింగ్ లేకుండా , తక్కువ సమయంలో వివిధ సబ్జెక్టులలో అనేక కాన్సెప్ట్ ను అర్థం చేసుకోవడం కష్టమన్నారు. చివరగా అసాధారణ విజయాన్ని సాధించినందుకు సుహాస్ ను అభినందించారు. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ (ఎంబిబిఎస్), డెంటల్ (బిడిఎస్) ఆయుష్ (బిఎఎంఎస్, బియు ఎంఎస్, బిహెచ్ఎంఎస్ మొదలైనవి) కోర్సులను అభ్యసించాలనుకునే విద్యార్థులకు దేశంలోని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో, విదేశాలలో ప్రాథమిక వైద్య అర్హతను పొందాలనుకునే వారికి అర్హత పరీక్షగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతి సంవత్సరం నీట్ నిర్వహిస్తుందన్నారు.

నాసిరకంగా జాతీయ రహదారి నిర్మాణ పనులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులకు ఉపయోగిస్తున్న గ్రావెల్ నాసిరకంగా ఉండటంతో పాటు వాటర్ తో కన్సాల్డేషన్ కూడా సక్రమంగా జరగడం లేదని ఆరోపణలు వెత్తుతున్నాయి. కొద్దిరోజుల కిందట కందుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం రోడ్డు నిర్మాణ పనులకు శుద్ధ మట్టి వాడారని ఆరోపించారు. పనుల పర్యవేక్షణలో ఇంజినీరింగ్ అధికారులు కనిపించడం లేదని ఆనాడు ఆయన ఆరోపించారు. మాలకొండ నుంచి సింగరాయకొండ వరకు జరిగే ఈ పనులు అనుకున్నంత వేగంగా జరగక పోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కాంట్రాక్టర్ మనుషులు తప్ప ఇంజనీరింగ్ అధికారులు పెద్దగా పనులు జరిగే సమయంలో కనిపించట్లేదు. ఇటీవల అనదపురం ప్రాంత భూముల్లో రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. కానీ తమకు రావాల్సిన నష్టపరిహారం రాలేదని రైతులుఆందోళన చేశారు. నిర్మాణ పనులు సంనాణ్యంగా జరుగుతున్నాయో లేదో సంబంధిత అధికారులు ప్రజలకు ఉన్న అనుమానాలు తీర్చాల్సిన అవసరముంది.

డబ్ల్యుఎస్ఓ బోర్డు డైరెక్టర్‌గా బిందుమీనన్

ప్రజాశక్తి-నెల్లూరు :అపోలో స్పెషాలిటీ వైద్యశాల సీనియర్ కన్సల్టెంట్, న్యూరాలజిస్ట్ డాక్టరు బిందుమీనన్‌కు అరుదైన గౌరవం దక్కింది. శనివారం అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆ వైద్యశాల డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టరు శ్రీరాం సతీష్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ అపోలో వైద్యశాలలో సీనియర్ కన్సల్టెంట్‌గా, న్యూరాలజిస్టుగా రోగులకు సేవలందిస్తున్న డాక్టరు బిందు మీనన్ వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టర్‌గా ఎన్నిక కావడం సంతోషకర మన్నారు. వైద్య వృత్తిలో అడుగిడుతున్న యువత, ముఖ్యంగా న్యూరాలజిస్టులుగా వైద్యసే వలందించేందుకు సిద్ధమవు తున్న వైద్యులు డాక్టరు బిందుమీనన్‌ను ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. నరాలకు సంబం ధించిన అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి న్యూరాలజిస్టుగా ఆమె అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. డాక్టరు బిందుమీనన్ మాట్లాడుతూ 2024- 2028 కాలానికి వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టరుగా ఎన్నిక కావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీరామ్ సతీస్, పక్కన డాక్టర్ బిందుమీనన్

ఇంటూరికి కేక్ తినిపిస్తున్న అభిమానులు

'ఇంటూరి'కి శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి-కందుకూరు

ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వస్తున్న వారితో గత నాలుగు రోజులుగా కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం కిటకిటలాడుతోంది. వివిధ వర్గాల ప్రజలు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెబుతున్నారు. పుష్పగుచ్ఛాలు అందిస్తూ శాలువాలతో సత్కరిస్తున్నారు. కందుకూరు పట్టణంలోని పలువురు ముస్లిం సోదరులు, నాగేశ్వరరావు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి షేక్ ఫిరోజ్, షేక్ ఇశ్రాని, రూబీ, ఖాదర్బాషా, గౌస్ బాషా, అమీరుల్లా, వలి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం ఆధ ్వర్యంలో మాలకొండలో 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. కందుకూరు పట్టణానికి చెందిన తొట్టెంపూడి రమణ ఆధ్వర్యంలోనూ 101 కాయలు కొట్టారు.

10న సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు

యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఈనెల 10 తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కందుకూరు అంకమ్మ గుడి వద్ద ఉన్న సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో జరుగుతుందని యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి హైగ్రీవ రావు, సుబ్బారావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు (సిఐటియు) ఎస్ఏ గౌస్ , అడ్వైజర్ డి రవి కుమార్ తెలిపారు. ఈ మేరకు వారు ఓ ప్రకటన విడుదల చేశారు.

రామోజీరావుకు నివాళి

టిడిపి కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు టిడిపి ఘన నివాళులు అర్పించింది. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈనాడు పత్రిక, చానల్స్ ద్వారా కోట్లమందిలో చైతన్యాన్ని నింపి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఇంటూరి నాగేశ్వరరావు కొన్యిఆడారు. పేదలను, బాధితులను ఆదుకోవడంలో రామోజీరావు ముందు నిలిచారన్నారు. తెలుగు భాషను పరిరక్షించడంలో ఎనలేని సేవ చేశారన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ఉన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో..

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో..

జర్నలిజం దిక్సూచి చెరుకూరి రామోజీరావు మరణం తెలుగు ప్రజలకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తుందని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కాలేజీలో సిబ్బంది, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. జాతీయస్థాయి రాజకీయ నాయకులు సైతం ప్రజాస్వామ్యవాదిగా ప్రశంసలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఒక తెలుగు తేజం అంతరించినట్లయిందన్నారు. లక్షలా దిమందికి జీవనోపాధి కల్పించి, పలు రంగాల్లో విజేతగా రామోజీ ఒక లెజెండ్ గా నిలిచిపోయారన్నారు. కొద్దికాలం ఆయన సంస్థల్లో పనిచేసి ఆదర్శంగా భావించిన వేలాదిమంది పలు రంగాల్లో నిష్ణాత్తులుగా నిలిచి ఆయన్ను గుండెల్లో నింపుకున్న తనలాంటి వారికి దైవ సమానమని రామయ్య పేర్కొన్నారు." ఒంగోలు బుల్ " ఒకటిన్నర దశాబ్దం పాటు "ఈనాడు"లో కందుకూరు నుండి హైదరాబాద్ వరకు వివిధ స్థాయిల్లో పనిచేసిన తనకు రామోజీరావు తో ఉన్న అనుబంధం మాటల్లో చెప్పలేనిదిగా రామయ్య అభివర్ణించారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

‘అమ్మఒడి’లో అక్రమాలపై చర్చ

నిలిచిన ‘ఆధార్’ సేవలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అమ్మ ఒడి పథకానికి సంబంధించి జిల్లాలో అవినీతి అక్రమాలు భారీగా జరిగినట్లు చర్చ జరుగుతోంది. అమ్మఒడి పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారు. తెల్ల రేష న్ కార్డు కలిగి ఉండి ప్రభుత్వ లేదా ప్రయివేటు పాఠశా లల్లో చదివించే పిల్లలకు అమ్మ ఒడి పథకం వర్తించేలా నాటిని వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కింద అర్హులైన బిడ్డల తల్లులకు ఏటా రూ. 15,000 ఆ ర్థిక

సహాయం ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఈ పథకం అమలులో రాష్ట్ర స్థాయిలో భారీ అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. రెండు వారాల కింట ఈ కుంభకో ణం వెలుగు చూసినట్లు తెలిసింది. ఈ కారణంగానే సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఆ ధార్ సేవలు నిలిపి వేసినట్లు చెబుతున్నారు.

జిల్లాలో మూతబడ్డ 211 మీ సేవా కేంద్రాలు

ఆధార్ సేవలు నిలిచి పోవడంతో జిల్లాలో 211 మీ సేవ సెంటర్లు మూతబడ్డాయి. మీ సేవ కేంద్రాలలో గత రెండు వా రాలకుపైగా ఆధార్ సేవలు నిలిచి పోయాయి. దీంతో ప్రజలు అనేక ఇ బ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పోస్టాఫీసుల్లో తపాలా శాఖ ఆధార్ సేవలను నిలిపివేసింది. వాస్తవాలు ఏ మి టో తెలియక పోయినా అమ్మ ఒడి పథకంలో జరిగి న భారీ కుంభకోణం కారణంగానే ఆధార్ సేవలు నిలిచి పోయాయానే ప్రచారం సాగుతుం డడంపై ప్రజలు విస్తుపోతున్నారు.

కూలీలను ఇబ్బందులు పెట్టొద్దు

ప్రజాశక్తి-వలేటివారిపాళెం

ఉపాధి పథకం పనులను రాజకీయాలకు ముడిపెట్టి కూలీలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని సిఐటియు జిల్లా, వలేటివారిపాలెం మండల నాయకులు జి వి బి కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారిన ప్పుడల్లా ఉపాధి పథకం క్షేత్ర సహాయకులను మారుస్తున్నారని, ఈ నెపంతో గ్రామాలలో ఉపాధి పనులే జీవనాధారంగా ఉన్న కూలీలకు పని లేదని చెప్పడాన్ని ఆయన నేరంగా పరిగణించారు. ప్రస్తుతం గ్రామాలలో వ్యవసాయ పనులు కూడా మందగించాయని, ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించి వారికి గిట్టుబాటు కూలీ లభించేలా ఉపాధి పథకం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వెంకటాచలంలో ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి-వెంకటాచలం

జనరల్ ఎలక్షన్స్ కౌంటింగ్ ముగించిన సంద ర్భంగా శాంతి భద్రతల దృష్ట్యా వెంకటాచల గ్రామంలో డిఎస్పి, పొదలకూరు సిఐల నేతత్వంలో బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి మెజారిటీకి గండి..!

సర్పంచ్ వెంకటసుబ్బయ్య టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని పాం రెడ్డిపాలెం వైసిపి నాయ కులు, గ్రామ పంచాయతీ సర్పంచ్ కదురు వెంకట సుబ్బయ్య ఎన్నికలకు వారం ముందు టిడిపిలో చేరారు. వైసిపి నాయకులకు తన సత్తా ఏమిటో చూపించారు.టిడిపికి గట్టి పట్టున్న పాపిరెడ్డిపాలెం పంచా యతీలో 2019 సార్వత్రిక ఎన్నిక ల్లో వెంకట సుబ్బయ్య టిడిపిని దెబ్బకొట్టారు. ఈ పంచా యతీలో మొత్తం 14 00 ఓట్లు

ఉండగా 2019 ఎన్నికల్లో 1100 ఓట్లు పోలయ్యాయి. ఈ నేప థ్యంలో వెంకట సుబ్బయ్య వైసిపి అ భ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డికి 300 చిల్లర ఓట్ల మెజారిటీ రప్పించి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి షాక్‌నిచ్చారు. తాజాగా 2024 ఎన్నికలకు కేవలం వారం ముందు వెంకటసు బ్బయ్య వైసిపికి గుడ్ బై కొట్టి టిడిపిలో చేరారు. ఈ ఎన్నికల్లో కూడా సర్పంచ్ కదురు చక్రం తిప్పారు. పంచాయతీలో టిడిపికి 200పై చిలుకు మెజారిటీని వెంకట సుబ్బయ్య సాధించి వైసిపిని దెబ్బకొట్టారు. 2019 సార్వత్రిక ఎన్నికల త ర్వాత టీడీపీ పని అయిపో యింద న్న అభిప్రాయం అన్ని రాజకీయ పా ర్టీలలో వ్యక్తం అయ్యింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పాపిరెడ్డి పాలెం పంచాయతీ ప్రజల మద్దతును కూడగట్టి వెంకట సుబ్బయ్య జయకేత నం ఎగురవేయడం గమనా ర్హం. వెంకట సుబ్బయ్య గురించి ప్రస్తుతం మండలంలో చర్చ జరుగుతోంది.

ఊహాకందని విధంగా ప్రజాతీర్పు

ప్రజాశక్తి-నెల్లూరు

రాజకీయ విశ్లేషకుల ఊహాకందని విధంగా సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాతీర్పుని చ్చారు. వైసిపి నాయకులు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశామని, ప్రజలందరూ తమ పార్టీని ఆదరిస్తారని 175 స్థానాల్లో తమ అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తారంటూ ఓట్ల లెక్కింపు రోజు మధ్యాహ్నం వరకు ధీమా వ్యక్తం చేశారు. మరి కొంత మంది ఏకంగా తమ పార్టీ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 9వ తేదీన ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమంటూ మీడియా ముందు ప్రకటనలు చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులు గెలిచి తీరుతారని, అత్యధికంగా మోజార్టీ సైతం సాధిస్తామని, పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన వైసిపి అభ్యర్థి రాష్ట్ర స్థాయిలో మోజార్టీ సాధిస్తారంటూ పోటీ పడి మరీ పందేలు కాశారు. ఎవరూ ఊహించని విధంగా జిల్లాలో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాల్లో, పార్లమెంట్ స్థానం సైతం విజయం సాధించింది. తమ ఊహలకు విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు రావడంతో వైసిపి నాయకులు తమ సెల్‌ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయగా, మరి కొంత మంది కుటుంబ సభ్యులకు సైతం సమాచారం ఇవ్వకుండా మాయమ య్యారు. టిడిపి అభ్యర్థులు అనూహ్యంగా విజయం సాధించడంతో పార్టీ కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఉన్న నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకోవడంలో మునిగితేలిపోయారు. ఎన్నికల ముందు, ఓట్ల లెక్కింపు వరకు కిటకిటలాడిన వైసిపి జిల్లా కార్యాలయం, శాసనసభ్యుల, మంత్రుల ఇళ్లు ఫలితాలు వె లు వ డి న

వీక్షణం

అ నం త ర ం వెలవెల పోయాయి. టిడిపి, జనసేన, బిజెపి పార్టీ కార్యాలయాలు మాత్రం కార్యకర్తలతో కిటకిటలాడాయి. నిన్నా..మొన్నటి వరకు టిడిపి పార్టీకి చెందిన నాయకులతో, కార్యకర్తలతో కోపంగా మాట్లాడిన పోలీసులు ఒక్కసారిగా ఎక్కడ లేని అభిమా నాలు చూపిస్తూ, టిడిపి నాయ కుల ఇళ్లకు, గెలుపొందిన ఎంఎల్‌ఎ, ఎంపి ఇళ్లకు, ప్రముఖ నాయ కుల ఇళ్లకు పూల బొకేలతో వెళ్లి నవ్వుతూ పలకరి ంచడం కనిపించింది. టిడిపి అభ్యర్థులు ఎంఎల్‌ఎలుగా, ఎంపిగా గెలుపొం దడంతో నిన్నా మొన్నటి వరకు వైసిపి మద్దతు దారులుగా వ్యవహరించిన అనేక మంది తమ రూటును మార్చి టిడిపి నాయకుల ఇళ్లకు క్యూ కడుతు న్నారు. వైసిపి నాయకులు ఆ పార్టీ శ్రేణులను రెచ్చగొట్టి, టిడిపి నాయకులపై, కార్యకర్తలపై గతంలో దాడులకు ఒడి గట్టారు. ఒక్క సారిగా వైసిపి అధికారం కోల్పోవడంతో టిడిపి కార్యకర్తలపై, నాయకులపై దాడులకు పాల్పడిన కొంత మంది వైసిపి కార్యకర్తలు మిమ్ములను నమ్మి, మీ బెదిరింపులకు బయపడి టిడిపి నాయకులపై, కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డామని, ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలోకి రావ డంతో తమ జీవితాలు నాశనం చేశార ంటూ ఫోన్ చేసి మరి వైసిపి నా యకు లపై నోటికి వచ్చినట్లు దూషణలు చేస్తు న్నారు. ఎన్నికల ఫలితా లు వచ్చిన తరువాత జిల్లాలో చిన్నపాటి జల్లులు కురవ డంతో వాతావరణం చల్లబడ ి నప్పటికీ వైసిపి పరాజయం, టిడిపి తిరుగులేని విజయం సాధిం చడంతో గతంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు చేసిన దాడుల్లో దెబ్బతిన్న వారు తిరిగి ప్రతి దాడులకు ఎక్కడ దిగతారో..ఎక్కడ ఏ సమయంలో ఎటువంటి దాడులు జరుగుతాయో అన్న భయంతో బిక్కుబిక్కు మంటూ ఇంటి నుంచి బయటకు రాకుండా గడిపే స్తున్నారు. ప్రస్తుతం విజయం సాధించిన టిడిపి నాయకులు ప్రతి దాడులకు కార్యకర్త లను ఉసి గొల్పకుండా ప్రజా సంక్షే మానికి , పట్టణాభివృద్ధికి అవసరమైన పనులు పూర్తి చేసి ప్రజల మెప్పు పొందాలని కోరుకుంటున్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT GUNTUR, GUNTUR DISTRICT ARBITRATION CLAIM PETITION No. 38/2023

BETWEEN:
M/s. SHRIRAM CHITS INDIA (P) LTD., Guntur-I Branch Rep by its Legal Manager/G.P.A.Holder . ...Disputant.

VERSUS

Koduru Satya Venkata Subba Rao and others ...Opponents
2. Koduru Srinivasa Rao, S/o : K S R Krishna Rao Kotaiah, Hindu, aged 59 years, Employee, W/as: VLB Branch Head, Emp Id: 322280, O/o: Union Bank Of India, Kavali Branch, Kavali, Nellore. .Opponents.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.39,584/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 11-06-2024 at O/o District Registrar, Guntur 10.30 A.M. in the Forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 16-04-2024
DEPUTY REGISTRAR OF CHITS, Guntur

మాట్లాడుతున్న ఎస్‌పి

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధమ కర్తవ్యంగా భావించి “పోలీస్ వెల్ఫేర్ డే” నిర్వహిస్తున్నామని,జిల్లాలో ప్రశాంత వాతావరణ పరిరక్షణ, ప్రజా రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడంతోపాటు పోలీసు సిబ్బంది సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ స్పష్టం చేశారు. శనివారం నగరంలోని ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు వెల్ఫేర్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. పారదర్శకతతో కోరుకున్న చోటుకే ఖాళీల ఆధారంగా పోలీసు సిబ్బందికి స్థాన చలనం కలిగిస్తామన్నారు. విధినిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరికలు చేశారు. డిపిఓ పరిపాలన విభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు సూచనలు చేశారు. పోలీసు వెల్ఫేర్ డే కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నుంచి బదిలీలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుండి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను, అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కతంగా ఉన్న సమస్యలకు అర్జీలు అందాయన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలి

ప్రజాశక్తి-కావలి

2024 ఎన్నికల్లో ఎన్.డి.ఎ. కూటమిని ఓటర్లు అత్యధిక మెజారిటీతో గెలిపించారని గెలిచిన, ఓటమిపాలైన పార్టీలు తమతమ కార్యకర్తలను హింస, విధ్వంసాలు చేయకుండా నిరోధించాలని సామాజిక మహిళా కార్యకర్త చాకలకొండ శారద ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జూన్ 4వ తేదీ ఫలితాల విడుదల తర్వాత నిషేధించబడిన విజయోత్సవాలు జరిగినా, ఎలాంటి విధ్వంసాలు జరగకపోవడం హర్షణీయమన్నారు. కానీ విజయోత్సాహంతో జరి పిన వేడుకలకు ఎవరికీ అభ్యంతరం ఉండదన్నారు. 5వ తేదీ నుండి అక్కడక్కడా విగ్రహాలు, ప్రభుత్వ - ప్రయివేట్ ఆస్తుల ధ్వంసం జరుగుతున్నట్లు వార్తలు వినవస్తున్నాయన్నారు. ప్రజలిచ్చిన తీర్పును మన:పూర్వకంగా గౌరవించాలే గానీ, విజయం మత్తుతో ప్రత్యర్థి పక్షాల విగ్రహాలు, నేమ్ ప్లేట్లు, దిమ్మెలు, ఆర్‌బికె భవనాలను, జ్ఞాపికలను విధ్వంసం చేయడం ఏ రాజకీయ పార్టీకి ప్రతిష్ట పెరగదన్నారు. ఒకరి ఆస్తులను మరొకరు ధ్వంసం చేసి, భౌతిక దాడులు చేసుకుంటుంటే, ఇక ప్రజాస్వామ్యంలో ప్రత్యక్ష ఎన్నికలకు విలువేముం టుందని అన్నారు. విజయం సాధించిన కూటమి లోని పార్టీలు తమ కార్యకర్తలను అదుపు చేసుకోవా లని, సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించ కుండా చూడాలన్నారు. 2019 ఎన్నికల్లో గెలిచిన పార్టీ చేసిన దాడులు, ధ్వంసాలు పునరావృతం అయితే వారికి, వీరికి ఏం తేడా ఉంటుందన్నారు. పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే శాంతిభద్రలను కాపాడేలా నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాజీవనానికి భంగకర చర్యలను అదుపు చేయాలని శారద విజ్ఞప్తి చేశారు.

కోవూరులో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-కోవూరు

పట్టణంలోని బజార్‌సెంటర్‌లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. కుళ్లిన కూరగాయలతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి

www.prajasakti.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 9 జూన్ 2024

అందరి నోట.. 'శేషు' స్కూల్ మాట..

శేషు స్కూల్లో యోగా నేర్పుతున్న దృశ్యం

కరస్పాండెంట్ బి. శేషు, Bsc.,B.L.

ప్రజాశక్తి-నెల్లూరు

చదువు చెప్పడమే కాదు.. చదువు నేర్పాలి అనేది శేషు స్కూల్ లక్ష్యం. చిన్నారుల్లో నిరంతరం స్ఫూర్తిని జ్వలింప చేయాలనేది చేసే స్కూల్ గేయం. తల్లిదండ్రుల కలల సాకారానికి శాశ్వత చిరునామాగా నిలిచి, విలువలతో కూడిన విద్యాలయం. బుజబుజ నెల్లూరు లోని శేషు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చదువుకు ఆలయమే కాదు.. సంబరాలకు నిలయం కూడా. వేడుకలకు వేదిక మాత్రమే కాదు.. విజయాలకు కూడిక కూడా. 2023-24 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 592, 589, 571 మార్కులతో సనా సమ్రీన్, తస్మీమ్, శ్రావణి ప్రభంజనం సృష్టించారు. శేషు స్కూల్‌కు అత్యంత విజయాన్ని అందించారు. సాంస్కృతిక సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటే విధంగా జరుగుతాయి. నరనరం ఉత్తేజింపట్లుగా గుండెల నిండా దేశభక్తిని నింపుకొని అంగారంగా వైభవంక స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జరుగుతాయి. గణతంత్ర దినోత్సవం వేడుకలలో పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 82మంది చిన్నారులు వీరభారత పుత్రులకు ఉత్తమ నిత్యం ద్వారా వందనాలు అర్పించి అందరిని మెప్పించి కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకొని శేషు స్కూల్ ఘనతను చాటారు.

అద్వితీయమైన ప్రతిభతో పాటుఅరుదైన విజయం సాధిం చిన మరో అంశం 100 దేశాలలో ఒకేసారి జరిగిన 'శతక పద్యార్చని' 80మంది విద్యార్థులతో జరిపిన శతక పద్యార్చని' మారుమూల గ్రామమైన బుజబుజ నెల్లూరు నుండి హిమాలయ శిఖరంగా ఎగసి అంగరాజ్యమైన అమెరికాలోని తానా సంస్థ నుండి సర్టిఫికెట్‌ను సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లో సభ చరిత్రలోనే ఎప్పుడూ జరిగినీ విధంగా 12బహుమతులు గెల్చుకొని బాలోత్సవ చరిత్రను తిరగరాసి శేషు స్కూల్ కీర్తి కిరీటంలో మరో మైలురాయి లాంటి విజయాన్ని అందించి అందరితో నిరాజనాలు అందుకున్నారు. శేషు స్కూల్ చిన్నారులు అత్యంత వైభవంగా సైన్స్ పార్క్ 24కె నిర్వహించిన వినోదమే కా దు విజ్ఞానాన్ని పొందడంలో తమకు తాము సాటి అని సత్తాచాటి అందరినీ అలరించారు. మహిళా సాధికారతను పాఠశాలలో నెలకొల్పడేమే కాక మహిళ దినోత్సవం రోజు మహిళల కు ఉపాధ్యాయులకు చీర సారెనిచ్చి సమాచిత రీ తి లో సత్కరించి శేషు సర్వదా అభినందనీయుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ రోజు కస్తూర్బా కళాక్షేత్రంలో కలెక్టర్ సమక్షంలో అద్భుతమైన నృత్య ప్రదర్శన జరిపి ప్రశంసలు అందుకొని శేషు స్కూల్ బావుటాను విజయవంతంగా ఎగురవేశారు. జాతి భవితవ్యాన్ని నిర్దేశించే సృష్టికర్త అయిన గురువులను ఉపాధ్యాయ దినోత్సవం రోజు సన్మానించి గురువుల పట్ల గౌరవాన్ని పిల్లల్లో కలుగజేశారు. కుల మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు కమనీయంగా జరుగుతాయి. జిల్లా స్థాయిలో జరిగిన చిత్రలేఖ పోటీలలో జ్ఞాన థెరిస్సా, హమ షరాఫన్ బహుమతులు పొందారు. కిండర్ గార్డెన్ చిన్నారులకు గాటివేషన్ జరిపి తల్లిదండ్రుల ముందు చిన్నారి కేటివేషన్‌గా అవతరింపజేశారు. ఇలా ఎన్నో ఎన్నెన్నో మరెన్నో విద్యా వినోదం విజ్ఞానం సాంస్కృతిక సాంప్రదాయం సాంస్కృతిక ఇలా అన్ని రంగాలలో తమకు లేరు సాటి తమకు తామే పోటీ అని వినయంగా విద్యార్థులతో ఉపాధ్యాయులతో తమసత్తాను చాటింపజేసింది 'శేషు' స్కూల్.

'బాబా'స్కూల్లో ఉన్నత విద్య..

– కరస్పాండెంట్ షేక్. అమీర్జాన్

ప్రజాశక్తి-నెల్లూరు

నాణ్యమైన విధితో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నామని బాబా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ షేక్ అమీర్జాన్ పేర్కొన్నారు. తమ స్కూల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి పెళ్లికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా వారంవారం పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి ముందంజలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు వెనుకబడిన విద్యార్థులు గుర్తించి వారికి సైకాలజికల్ కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో ప్రిపరేషన్ పెంచి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మంచి హ్యాండ్ రైటింగ్ కోసం ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు డాన్స్ మ్యూజిక్ కరాటేలో శిక్షణ ఇస్తున్నామన్నారు. కంప్యూటర్‌లో క్లాసులతో పాటు పూర్తిస్థాయి డిస్టలైజ్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. స్కూల్ ప్రత్యేకతలు విశాలమైన ఆటస్థలం అన్ని ప్రాంతాలకు వ్యాన్ సౌకర్యం అందించడం చదువులు వెనకబడిన వారికి ప్రత్యేక పద్ధతిలో శ్రద్ధ వహించి శిక్షణ ఇస్తున్నామన్నారు. అలాగే అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయన్నారు.

స్కూల్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీనటులు సుమన్

నాణ్యమైన బోధనే లక్ష్యం..

– ఎల్‌ఎల్‌ఎఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఈ.కృష్ణచైతన్య

ప్రజాశక్తి-నెల్లూరు : నాణ్యమైన బోధనతో మంచి ఫలితాలు సాధిస్తూ ముందుకు పోతున్నామని ఎదుగుతారని ఎల్ ఎల్ ఎఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఈ.కృష్ణ చైతన్య అన్నారు. అలాగే చదువుపై భయం లేకుండా తమ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చుదుతున్నారని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా వెనుకబడిన విద్యార్థులు గుర్తించి వారి సైకాలజికల్ కౌన్సిలింగ్ ద్వారా వారికి విజయాలపై నమ్మకాన్ని పెంచుతున్నామన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ సృజనాత్మకతను విద్యార్థులు వెలికి తీసేందుకు అదనాపు ప్రోత్సాహం ఉంటుందని కమ్యూనికేషన్ ఏకాగ్రతకు ఉపయోగించే యోగా వేరిటేషన్ క్లాసులు ఇండోర్ అవుట్‌డోర్ స్పోర్ట్స్ ప్రోత్సాహం స్కూల్ స్కూల్లో స్ట్రిక్ట్‌గా ఇంగ్లీషులో మాట్లాడడం స్కూల్లో చేరిన వెంటనే హ్యాండ్ రైటింగ్‌పై మంచిమార్పు తీసుకురావడం మేనేజ్మెంట్ ప్రత్యక్ష బోధన పర్యవేక్షణ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతతో సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడటం కలిగి ఉంటుందన్నారు. అదేవిధంగా స్కూల్ ఆవరణంలో విశాలమైన ఆట స్థలం అనుభవజ్ఞులను ఉపాధ్యాయులతో క్రీడల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. స్కూల్ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ కృష్ణచైతన్య

'శ్రీ నేతాజీ'లో అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరం విజయమహల్ దగ్గర ఉన్న శ్రీనివాస అగ్రహారంలోని శ్రీ నేతాజీ ఎంఎస్ఆర్ పైలెట్ హైస్కూల్ అండ్ కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థులు ఎపిఆర్‌జెసిలో సీటు సాధించారని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఏప్రిల్ 25న జరిగిన ఎ.పి.ఆర్.జె.సి. ప్రవేశ పరీక్షల్లో తమ విద్యార్థులు ఘన విజయం సాధించి ఎపి గురుకుల కళాశాలలో అయిదుగురు విద్యార్థులు సీటు సాధించడం చాలా అభినందనీయమని పాఠశాల నిర్వాహకులు విద్యారత్నం నేతాజీ విద్యాసంస్థల చైర్మన్ ఎం వి నేతాజీ సుబ్బారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇంతటి ఘనవిజయం సాధించడంలో సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళాశాల ఎంపికైన తమ విద్యార్థులు షేక్.సాయి కిరణ్ ర్యాంకు 79, కె.నరసింహ చాణిక్య ర్యాంకు 358, యు.వెంకట దిలీప్ ర్యాంకు 607, బి ఉమేష్ చంద్ర ర్యాంకు 636, పి.వికాస్ ర్యాంకు 802 రాష్ట్రస్థాయిలో తమ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం చాలా అభినందియమన్నారు.

పదవ తరగతిలో...

2024 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో శ్రీనేతాజీ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శ్రీ నేతాజీ ఎంఎస్ఆర్ పైలెట్ హైస్కూల్ విద్యార్థిని వి.మనస్విచౌదరి హాల్ టికెట్ నెంబర్: 2418105726 ఫలితాలలో 528 మార్కులు వచ్చాయి.

నేతాజీ సుబ్బారెడ్డి

ఇంటూరిని కలిసిన తోపూరి రమేష్

ప్రజాశక్తి -లింగసముద్రం : కందుకూరు శాసనసభ్యులుగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావును లింగసముద్రం పంచాయతీలోని జంపాలవారిపాలెం టిడిపి నాయకులు తోపూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కందుకూరులోని నాగేశ్వరరావు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పని చేశారని రమేష్‌ను నాగేశ్వరరావు అభినందించారు. ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరీక్షణకు తరలించాలని 20 సంవత్సరాల తర్వాత కందుకూరులో తెలుగుదేశం జెండాను ఎగరవేశారని రమేష్ అన్నారు. ఆకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

'ఇంటూరి'ని కలిసిన 'కూరపాటి' దంపతులు

ప్రజాశక్తి - లింగసముద్రం : కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావును మేదరమెట్లపాలెం గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి ఆమె భర్త టిడిపి నాయకులు కూరపాటి శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులుగా ఎన్నికైన నాగేశ్వరరావును తొలిసారిగా కలిసిన వారు శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. పంచాయతీలో టిడిపి మెజార్టీ వచ్చే విధంగా శక్తివంచన లేకుండా పనిచేశారని మీ కృషి ప్రశంసనీయమని నాగేశ్వరరావు సర్పంచి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాధవి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి శాసనసభ్యులు సహకారం తీసుకుంటామన్నారు. ఆయన సూచనలు సలహాలతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పంచాయతీలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించే దిశగా ఈ ఐదు సంవత్సరాలు పనిచేస్తామని తెలిపారు.

విలువలే ఆధారంగా.. 'పర్వతరెడ్డి' ఎదుగుదల

ప్రజాశక్తి-నెల్లూరు

విలువలతోనే ఉన్నతస్థాయిలో తన ఎదుగుదలను నిరూపించుకున్న వ్యక్తి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి, రెడ్‌క్రాస్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. కళాశాలను స్థాపించి కొంతమంది పేదవిద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం.. రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ఎన్నికై బాధ్యతలు స్వీకరించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం.. అనంతరం శాసనమండలి సభ్యులుగా ఎన్నికై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పోరాడడం, తదనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులై తనకంటూ పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి. ఇలా సమాజంలో సౌమ్యుడిగా.. సమాజ సేవకుడిగా పేరొందిన ఆయన గురించి మరిన్ని విషయాలు..

నెల్లూరు సర్వోదయ కళాశాలలో ఇంటర్ డిగ్రీ, పూర్తి చేశారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యా లయంలో ఎంఎస్‌సి మ్యాథ్స్ పూర్తి చేసి అనంతరం ఎంబిఎ చేశారు. 1994లో నెల్లూరు విఆర్ కళాశాలలో పార్ట్ టైం అధ్యాపకుడిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. 1998లో గురువు కృష్ణారెడ్డితో కలసి కృష్ణచైతన్య విద్యా సంస్థలను ప్రాభించారు. ప్రస్తుతం వారి కళాశాలల్లో 16వేలమంది విద్యార్థులు విద్యనందుకుంటున్నారు. కళాశాలలో తక్కువ ఫీజుతో విద్యార్థులకు విద్యనందిస్తూ.. కొంతమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య నందిస్తున్నారు.

2019లో నెలూరు జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి కరోనా కష్ట సమయంలో రెడ్‌క్రాస్ ద్వారా ఎంతోమందికి సేవలందించారు. లాక్‌డౌన్ సమయంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పేదలు, యాచకులు వలస కార్మికులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో సుమారు 85వేల మందికి నాణ్యమైన భోజనాలు అందజేశారు. ప్రతిరోజు బాధితులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ప్లాస్మా సేకరించి ఎంతోమంది కోవిడ్ సోకిన వారికి సరైన సమయంలో ప్లాస్మా అందించి, వారి ప్రాణాలను కాపాడారు.ఇలా రెడ్ క్రాస్ చేసిన సేవలకు నెల్లూరు రెడ్‌క్రాస్‌కు దేశవ్యాప్త గుర్తింపు లభించింది. రెడ్‌క్రాస్ ద్వారా ఎంతోమందికి ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్, సిలిండర్ సేవలందించారు. కోవిడ్ ఆంక్షలు తొలగిస్తున్న సమయంలో సొంత ఖర్చులతో బస్సులు ఏర్పాటు చేసి వలస కూలీలను స్వస్థలాలకు పంపారు. ఇటీవల కాలంలో రెడ్‌క్రాస్ ద్వారా 400మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అమార్చే కార్యక్రమం చేపట్టారు. అంతేకాకుండా రెడ్‌క్రాస్ అభివృద్ధికి రూ.25లక్షలను రాష్ట్ర గవర్నర్‌కు అందజేసి చంద్రశేఖర్‌రెడ్డి తన సేవాగుణాన్ని చాటుకున్నారు. అనంతరం ఈ ఏడాది మార్చిలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎంఎల్‌సిగా సంచలన విజయాన్ని అందుకొని ప్రభుత్వ, ప్రయివేటు ఉపాధ్యాయులకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. మొదటగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్స్‌ను వారి సర్వీస్‌లో (రిటైర్మెంట్ లోపు) ఎప్పుడైనా వాడుకునే విధంగా ఉత్తర్వులను తీసుకువచ్చారు. అలాగే ప్రయివేట్ పాఠశాలలకు ఉన్న 3 సంవత్సరాల గుర్తింపును 8 సంవత్సరాలకు పెంచి ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు ఊరట కలిగించారు. అలాగే ప్రభుత్వ కాంట్రాక్ట్ అధ్యాపకులకు రెన్యువల్ వేగంగా ఇప్పించడం.. వారి సిఎల్‌స్‌ను 1505కు పెంచడం.. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలను కలిసి సమస్యలు వివరించి.. వాటి సాధనకు అనునిత్యం పాటుపడుతున్నారు. ఇటీవల రెండోసారి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. చైర్మన్‌గా పాలకమండలి, స్థానిక ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సహాయ, సహకారాలతో రెడ్‌క్రాస్ వద్ద సిసిరోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. అలాగే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రెడ్‌క్రాస్‌లో నూతన బ్లడ్ బ్యాంక్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేందుకు అడుగులు వేస్తున్నారు. ఇటీవల రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్లో 14 కోట్ల రూపాయలతో లీనియర్ యాక్సిలరేటర్ లాంటి అత్యాధునిక క్యాన్సర్ చికిత్స యంత్రాన్ని, సిటీస్కాన్ మిషన్‌ను మాజీ టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి చేతులమీదుగా ప్రారంభింపజేశారు. కేన్సర్ వ్యాధిపై మహిళల్లో అవగాహన కల్పిస్తూ.. అతి తక్కువ ఖర్చుతో నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై అవగాహన కల్పిస్తున్నారు. ఎంఎల్‌సిగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ మరోపక్క.. రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ఎనలేని సేవలు అందిస్తూ చంద్రశేఖర్ రెడ్డి సేవాగుణాన్ని చాటుకుంటున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మంచితనం నిజాయితీ, అనుకున్న పనినీ నిరవెర్చ గల సమర్థతను పది మందిని కలుపుకుపోయే ఆయన సమయస్ఫూర్తిని మెచ్చి వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడిగా నియమించారు. ఇలా ముఖ్యమంత్రిగా తనకిచ్చిన పనినీ బాధ్యత, అంకితభావం పట్టుదలతో నిర్వహిస్తున్నారు ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

నాణ్యమైన విద్య 'వేదవ్యాస' సొంతం

– కరెస్పాండెంట్ ఎ పి బాలాజీ

ప్రజాశక్తి-నెల్లూరు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యంత ఫలితాలు సాధించడమే వేదవ్యాస లక్ష్యమని ఆ స్కూల్ కరస్పాండెంట్ ఎసి బాలాజీ అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైకాలజికల్ కౌన్సిలింగ్ ద్వారా వారికి విజయాలపై నమ్మకాన్ని పెంచుతున్నామన్నారు. అదేవిధంగా స్కూల్ ఆవరణ విసారమైన ఆట స్థలం అనుభవిజ్ఞాన ఉపాధ్యాయులతో క్రీడల్లో శిక్షినిస్తున్నామని వివరించారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. విజయాలు పరంపరం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా స్కూల్ అడ్మిషన్స్ జరుగుతున్నాయని అని తెలిపారు.

వేదవ్యాస స్కూల్

విద్యార్థుల భవిష్యత్తుకు పునాది..

ఓవెల్ మోడరన్ స్కూల్

ఓవెల్ స్కూల్ చైర్మన్ ఆర్ . వేణు

ప్రజాశక్తి-నెల్లూరు

ఓవెల్ మోడరన్ పాఠశాలలో నూటికి నూటయాభై శాతం అకడమిక్ ప్రోగ్రాం ఉంటుంది. మన పాఠశాలలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు బోధించబడును. ఓవెల్ పాఠశాల సిస్టం, సినర్జీ విద్యార్థుల భవిష్యత్తుకు చక్కగా ఉపయోగపడుతుంది. ప్రీ – ప్రైమరీలో వివిధ రకాలైన యాక్టివిటీస్ ప్రతిరోజూ జరుగుతాయి. 5మోటార్ స్కిల్స్, గ్రాస్ మోటార్ స్కిల్స్, కంగ్నిటీవ్ స్కిల్స్, స్విమ్మింగ్, విక్టర్ – ట్విట్టర్ యాక్టివిటీస్ ఉంటాయి. ప్రైమరీ స్కూల్లో కో–కరికులర్ యాక్టివిటీస్, ఎక్స్‌ట్రా కరిక్యులమ్ యాక్టివిటీస్, యగ్జామినేషన్ సిస్టం ప్రత్యేకంగా ఉంటుంది.

అంతేకాకుండా 4, 5వ తరగతి విద్యార్థులకు అడ్వాన్స్ ప్రోగ్రాం ఉంటుంది. ప్రత్యేకించి 5 స్కిల్స్ ప్రోగ్రాం NAP(Numerical Aptitude Programme, LAP Logical Aptitude Programme,CAP Career Aptitude Programme, GAP General Aptitude Programme, SAP Science Aptitude Programme) అనేది విద్యార్థుల సృజనాత్మకతకు, కెరియర్‌కు అన్ని విధాల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. హైస్కూల్ లో VCO (Advance), 5 ఫౌండేషన్ అనే ప్రత్యేక ప్రోగ్రామ్స్ చెప్పబడుతాయి. 5 ఫౌండేషన్ అనేది అడ్వాన్స్ స్థాయిలో బేసిక్స్ చెప్పబడుతుంది. ఇందులో IQSAT Advance Quest Scholastic Aptitude Test, BQSAT Business Quest Scholastic Aptitude Test, COQSAT Civil Oriented Quest Scholastic Aptitude Test, MQSAT Medical Quest Scholastic Aptitude Test పైన చెప్పిన వాటిలో విద్యార్థులకు బేసిక్ స్థాయిలో బోధించడం వల్ల విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుంది. VCO (V Advance Central Olympiad) 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోధించపడును. దీనిలో 8 స్థాయిలలో (Maths, Physics, Chemistry) బోధించడం జరుగుతుంది. ఈ విధంగా వినూత్న పద్ధతులలో బోధించడం వల్ల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి దానిని వెలికి తీయడానికి అవకాశం ఉంటుంది.

ఈ కార్యక్రమాలన్నీ ప్రిన్సిపల్ యు.రమణయ్య నాయుడు చక్కగా పర్యవేక్షిస్తారు. పైకార్యక్రమాలు అన్ని సి.ఎం.డి.ఆర్. వేణు, సి.ఇ.ఒ ఆర్. ప్రమీల ఇ.డి.బాలు, జి.ఎం.మహదేవ్, డి.జి.ఎం. శ్రీనివాస్, ఎ.జి.ఎం. సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఇన్‌ఛార్జులుగా ఎం.రమాదేవి, సుప్రజ వ్యవహరిస్తున్నారు.

ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న జిఎం మహదేవ్

'ఇంటూరి'ని కలిసిన కల్పనా రంగనాథ్

టిడిపి గెలుపుతో నూతన ఉత్సాహం

– మాజీ ఎంపిపి కల్పనా రంగనాథ్

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులుగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావుకు మాజీ ఎంపిపి గూడూరు కల్పనా రంగనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. 2004 నుండి కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవకపోవడంతో నిరాశతో నిరీక్షణతో ఉన్న పార్టీ శ్రేణులకు ఈ గెలుపు ఎంతో ఉత్సాహాన్ని కలిగించిందని ఆమె అన్నారు. 20 సంవత్సరాలు తర్వాత టిడిపి అందుకు నియోజకవర్గంలో గెలుపొందడంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం జరిగిందన్నారు. పెద్దపవని గ్రామంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ వచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేశారన్నారు. గతంలో ఈ గ్రామంలో ఎన్నడు లేనివిధంగా 446 ఓట్లు మెజార్టీ తీసుకురావడంలో మహిళలు పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కందుకూరు శాసనసభ్యులుగా గెలుపొందిన ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

ఉత్తమ బోధనే 'శ్రీలక్ష్మీ' స్కూల్ ధ్యేయం

– సి.శ్రీనివాసులు కరస్పాండెంట్

ప్రజాశక్తి-నెల్లూరు

ఉత్తమ విద్య బోధన ద్వారా సమాజానికి మంచి పోరులుగా అందించడమే శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సి.శ్రీనివాసులు పేర్కొన్నారు. నూతన విద్యాబోధన పద్ధతులు సన్నిహితంగా మెలిగే అధ్యాపకుల బృందం ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ సృజనాత్మకతను విద్యార్థుల నుండి వెలికి తీసేందుకు అదనపు ప్రోత్సాహం ఉండేలా చూస్తారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక దృష్టి, ఏకాగ్రతకు ఉపకరించే యోగా మెడిటేషన్ క్లాసులు, ఇండోర్ అవుట్‌డోర్ స్పోర్ట్స్ ప్రోత్సాహం స్కూల్లో స్ట్రిక్ట్‌గా ఇంగ్లీషులో మాట్లాడడం స్కూల్లో చేరిన వెంటనే హ్యాండ్ రైటింగ్‌లో మంచిమార్పు తీసుకోవడంలో మేనేజ్‌మెంట్ ప్రత్యక్ష బోధన పర్యవేక్షణ ఉంటుంది. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడటం అదేవిధంగా మా స్కూల్‌లో అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు.

మాట్లాడుతున్న సిఐ వేల్పుల గిరిబాబు

గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా కలిసిమెలిసి ఉండాలని సిఐ వేల్పుల గిరిబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలో పలు వీధుల్లో సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు సార్వత్రిక ఎన్నికలు ముగియడం ఎన్నికల కోడ్ తీసివేసినట్లు, ప్రజలు ప్రశాంతంగా ఉండాలని వారికి సిఐ వేల్పుల గిరిబాబు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా ఒకరికొకరు కలిసి మెలసి ఉండాలని ఎన్నికల వరకే పార్టీలని అనంతరం అందరూ కుటుంబ సభ్యుల ఉండాలన్నారు. గొడవలకు పాల్పడి పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోదరభావంతో కలిసి మెలిసి ఉండడంతో గొడవలు దూరమవుతారని ప్రతిఒక్కరూ గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఎవరి పనులు వారు చేసుకోవాలని పలు సూచనలు చేశారు.

విద్యుత్ సిబ్బందికి అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యుత్ అంతరాయం కలవకుండా చెట్లను తొలగించిన విద్యుత్ శాఖ సిబ్బందికి పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని పలు ప్రమాదకర విద్యుత్ వైర్లకు అంతరాయం ఏర్పడే ప్రాంతాలు వేపుగా పెరిగిన చెట్లను విద్యుత్ శాఖ ఎఇ సూచనలతో సిబ్బంది ముందస్తు చర్యలుగా వాటిని తొలగించారు. అందులో భాగంగా ఉదయగిరి పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపు చర్యలు చేపట్టారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2:40 గంట వరకు చెట్లు తొలగింపు చర్యలతో పాటు పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలు ఏర్పాటు చేశారు. చేపట్టిన పనులతో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సిబ్బందికి పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి రాజశేఖర్

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 750పొగాకు బేళ్ళను వేలం కేంద్రానికి తీసుకురాగా.. వీటిలో 638పొగాకు బేళ్ళను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 83పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 34 ఎన్ బి 33 సిఆర్ 16ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 20 పొగాకు బేళ్లను వేళానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.331కాగా కనిష్ఠ ధర రూ.204, సగటు ధర రూ.265.18 నమోదు కాగా వేలంలో 24మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

చెరువుల సమస్యలు పరిష్కారమయ్యేనా..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జిల్లాలో చెరువులన్నీ నీరు ఎండిపోయి ఖాళీగా దర్శనమిస్తున్నాయి. చెరువుల సమస్యలను పరిష్కరించుకునేందుకు అనువైన పరిస్థితి నెలకొంది. అయితే ప్రభుత్వం చెరువుల సమస్యల విషయమే పట్టించుకోలేదు. విలువైన కాలువల సమస్య పరిష్కారానికి ఉపయోగించుకోలేని స్థితి ఏర్పడింది. రెండున్నర యేళ్ల క్రితం వరద పనుల పేరుతో కొన్ని పనులు చేపట్టడం మినహా రెగ్యులర్ నిర్వహణ ఊసే లేదు. చెరువుల విషయంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయి. ఈ తీరు తేనెల పరిస్థితి పరిశీలిస్తే ఉమ్మడి జిల్లాలో 1768 చెరువులున్నాయి. జిల్లాలో 2021 సంవత్సరంలో భారీ వర్షాలకు 407 చెరువులు దెబ్బతిన్నాయి. అప్పటినుంచి దెబ్బతిన్న చెరువులను పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించిందే లేదు. వరద మరమ్మత్తు అంటూ చేపట్టిన అవి పటిష్టత కన్నా నాయకుల ఆదాయ వనరు గానే ఉపయోగపడ్డాయి. దాంతో పలు సమస్యల చెరువులను వేధిస్తున్నాయి. అవి అలాగే కొనసాగుతున్నాయి. చెరువులకు తూముల దెబ్బతిని పంట కాలవలు అధ్వానంగా రైతులు అవసరాలు తీర్చలేని విధంగా ఉన్నాయి. అయినా అధికారులు చలనం లేదు.

ఎండిపోయిన చెరువు

ఆత్మకూరు నియోజవర్గంలో 69 చెరువులు ఉన్నాయి. వీటి పరిధిలో దాదాపు 40వేల ఎకరాలు యేటా సాగవుతోంది. అధికారిక ఆయకట్టు 34,268 ఎకరాలతో పాటు అదనపు ఆయకట్టు వీటి పరిధిలో ఉంది. యేటా చెరువులు పంట కాలువలు సమస్యలు పరిష్కరించి పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అయితే వైసిపి ప్రభుత్వం కాలంలో వరద మరమ్మతుల పేరుతో చేపట్టిన పనులు మినహా సమస్యలకు అనుగుణం గా నిర్వహణ లేదు. దాంతో చెరువుల తూములు కట్టలు పలుసమస్యలతో సతమతమవుతున్నాయి. తూములు సజావుగా లేక నీరు నిరంతరం వెళ్లే పరిస్థితి ఆత్మకూరు చెరువు మూడో నెంబర్ తూము సజావుగా లేదు. దాంతో ఈ తూము నుంచి చెరువులోకి వచ్చిన నీరు నియంత్రించకుండానే పోతూ ఉంటుంది. అయితే ఈ సమస్య పరిష్కారం కాలేదు. దాదాపు అన్ని చెరువుల తూములు ఇదే సమస్య వాటి చెక్కల దెబ్బతిని ఉన్నాయి. వాటి మరమ్మతులు కూడా చేయలేదు. మరోవైపు పంట కాలవల్లో తుంగ ఇతర మొక్కలు పెరిగి అడవిలా ఉన్నాయి. చెరువులోకి నీరు చేరినా ఆయకట్టుకు సజావుగా చేరని స్థితి పంట కాలువలకు మరమ్మతు లేదు. 2019లో ఆత్మకూరు చెరువు పంట కాలువలు మాజీ ఎంఎల్ఎ బొల్లినేని కృష్ణయ్య ఉచితంగా చేయిం చారు. అప్పటి నుంచి పంట కాలువల సమస్య పరిష్కారం లేదు. రైతులు అప్పటికప్పుడు పంటల మినహా ప్రభుత్వ పరంగా చేపట్టిన పనులు లేవు. దాంతో చెరువుల పరిధిలో సమస్యలు అధికంగా పెరిగిపోతున్నాయి.

'ఆనం'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఎగా ఎన్నికైన మాజీమంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని శనివారం ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్‌లు నెల్లూరులోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డిని శాలువాలతో సన్మానించారు.

ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పొంగూరు గ్రామంలో 104 ద్వారా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శాంతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. రోగులకు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూపించుకోవాలని కోరారు. హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశాలున్నారు.

పలుచోట్ల రామోజీరావుకు నివాళులు

బిట్రగుంటలో...

ప్రజాశక్తి-బిట్రగుంట : రామోజీరావు అకాల మరణం రాష్ట్రానికి తీరనిలోటని బోగోలు సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో శనివారం రామోజీరావుకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ రామోజీరావు హఠాత్‌మరణం పత్రికాలోకానికి, సినీ పరిశ్రమకు యావత్ తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని తెలిపారు. రామోజీరావు కమ్యూనిస్టు భావాలకు అనుకూలంగా ప్రవర్తించేవాడని, పత్రికారంగంలో విశేష అనుభవం విలువలతో కూడిన రాజకీయరంగంలో ఆయన మెలిగాడని తెలిపారు. వ్యాపార రంగంలో పత్రికను, ప్రియా పచ్చళ్లు, ఫిలింసిటీ సినీరంగంలో ఆయన ఎంతమందికి ఉపాధి కల్పించారని ఆయన మరణం తెలుగు రాష్ట్రాలకు తీరనిలోటని పోగోల్ మండల సిపిఎం తరపున ఆయనకు నివాళులర్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వనాథరావు పేట కమిటీ సభ్యులు ఎన్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : తెలుగు వెలుగు, జాతి ఆణిముత్యం రామోజీరావు జీవితం ఆదర్శమని ఉదయగిరి, వింజమూరు టిడిపి మండల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళి అర్పించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం, వింజమూరులోని టిడిపి ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు చెరుకూరి రామోజీరావు తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పారన్నారు. ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి, రామోజీ ఫిలింసిటీ నిర్మించి సినిమా ఇండస్ట్రీకి ఎంతోసేవ చేశారన్నారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు గానూ పద్మభూషన్, పద్మ విభూషణ్ అందుకున్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు మండల టిడిపి నాయకత్వంలో ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉదయగిరి, వింజమూరు మండల అధ్యక్షులు చింతబోయిన బయన్న యాదవ్, గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు, యారం కిష్టయ్య, వనిపెంట సుబ్బారెడ్డి, గురజాల వాసు నాయుడు, గణపం సుదర్శన్ రెడ్డి, పాములపాటి మాల్యాద్రి, ఎమ్మెస్ నాయుడు, ఆరి కొండ శ్రీనివాసులు, చేబ్రోలు వసంతరావు, గుద్దుగుంట శీను, యాల్లాల బాలాజీ గున్నం శ్రీనివాస్ రెడ్డి హరిబాబు, ఓబుల్ రెడ్డి, బొజ్జ నర్సింహులు, నల్లిపోగు రాజా నర్సింహులు, గడ్డం శ్రీనివాసులు, సంధాని, మాబాషా, పెద్ద వెంకటయ్య, మేస్త్రీ వేంకటేశ్వర్లు, మట్ల రామయ్య, సుబ్బయ్య, నాగయ్య, సజిల్, హరీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కాంతరావు, బ్రహ్మా రెడ్డి, బాలకృష్ణ, ఈశ్వర్, రామ్మోహన్, శివకృష్ణ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : రామోజీ గ్రూప్స్ అధినేత చెరుకూరి రామోజీరావు మృతిపై కలిగిరిలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు రామోజీరావు చిత్రపటానికి శనివారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈనాడు పత్రిక అధినేతగా అక్షరాలకు ప్రాణం పోసి ప్రజా సమస్యలపై పోరాటం చేసిన అక్షర యోధుడని వారు పేర్కొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : ఈనాడు సంస్థ అధినేత చెరుకూరి రామోజీరావుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్ ఘన నివాళులు అర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో రామోజీరావు పార్థివదేహాని సందర్శించి ఆయన మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు మరణం జర్నలిజం రంగానికి పేద బడుగు బలహీన వర్గానికి తీరని లోటు అన్నారు. అలాగే రామోజీరావు ఎన్నో సంస్థలు ఏర్పాటు చేసి ఈ దేశంలో ఎందరికో ఉపాధి కల్పించారని కొనియాడారు. అలాగే రామోజీరావు ఈ దేశంలో ఎక్కడ ప్రకృతి విపత్తులు జరిగిన తన సంస్థల ద్వారా ఎందరో పేదలను ఆదుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పవిత్ర సంస్థల అధినేత టిడిపి నాయకులు వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

కలిగిరిలో...

ప్రజాశక్తి-కలిగిరి : ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని రాఘవేంద్ర అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను రాఘవేంద్ర గుర్తు చేసుకున్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని తామంతా భావించామని, కానీ ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని రాఘవేంద్ర అన్నారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన రామోజీ తెలుగు ప్రజల ఆస్తి అని ఆయన మరణం రాష్ట్రానికే కాక దేశానికి కూడా తీరని లోటని రాఘవేంద్ర అభిప్రాయపడ్డారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని రాఘవేంద్ర అన్నారు. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేలమందికి ఉపాధి కల్పించారన్నారు. మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేకమైన శకం అని కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి, ఎక్కడా తలవంచకుండా రామోజీ విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. దశాబ్దాల తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజహితం కోసం రామోజీరావు పనిచేశారన్నారు. రామోజీరావు అస్తమయంపై కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ బిసిసెల్ కార్యదర్శి గంధం అంకయ్య, కావలి బిసిసెల్ ప్రధాన కార్యదర్శి ఏటూరి శివకుమార్, బిసి రజక నాయకులు పొదిలి మదన్ తలమంచి రాంబాబు, కుందుర్తి పొత్తు రాజు, కంచెర్ల శ్రీను, వేదవతి, మునుముడి వాసు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరంలో విద్యార్థులు

ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక శాఖ గ్రంథాలయంలో ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. విద్యార్థులకు మేధావులు, గ్రంథాలయాల అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన, ఆటలపోటీలలో గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సురేంద్ర రెడ్డి, రంగా రెడ్డి (టీచర్) సత్య నారాయణ భాస్కర రావు, రహం తుల్లా, వెంకయ్య, విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రామోజీ రావు జీవితం అందరికీ ప్రేరణ

ప్రజాశక్తి-వెంకటాచలం

రామోజీ రావు జీవితం అందరికీ ప్రేరణ అని పొదలకూరు విజ్ఞాన్ జూనియర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఏ.సుబ్బారావు, జి.ఎన్ రెడ్డి అన్నారు.శనివారం కళాశాల లో రామోజీ రావు చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు స్వయంకృషితో కష్టపడి అనేక రంగాల్లో విజయం సాధించారని కొనియాడారు. ఒక ధ్రువతారలా నిరంతరం వెలుగుతూ ఉంటారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శమని, రామోజీరావు ఒక పోరాట యోధుడు" అని అన్నారు.శ్రమ పడితే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చు అనడానికి రామోజీరావు జీవితమే నిదర్శనమన్నారు. ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని,పత్రికా రంగంలో వినూత్న ఒరవడిని తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో కాలేజీ అకడమిక్ డీన్ సి.హెచ్. కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ఏ.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రామోజీరావుకు ఘన నివాళులు

నివాళులర్పిస్తున్న పాత్రికేయులు, తదితరులు

ప్రజాశక్తి-కావలి

ఈనాడు సంస్థల అధినేత, అక్షర యోధుడు రామోజీరావు మృతికి కావలి పౌర సమాజం కన్నీటి నివాళులర్పించింది. శనివారం కావలి పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి ముంగిట ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవకులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. రామోజీరావు ఘనతను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో తెదేపా నాయకులు గుత్తికొండ కిషోర్, గాదం శెట్టి వేణుగోపాల్, పోతు గంటి శ్రీకాంత్, పాదర్తి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు కందికట్టు నారాయణ, వోలేటి నాగేశ్వరావు, కోటేశ్వరరావు, జాగర్లమూడి రామారావు, సాయి, ఎం.రామారావు, తదితరులు హాజరై రామోజీ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎంఎల్ఎ కావ్యక్రిష్ణారెడ్డి

అక్షర శిల్పి, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి టీడీపీ కార్యాలయంలో రామోజీ రావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని తెలిపారు. ఈనాడు దినపత్రికను స్థాపించి అతి తక్కువ సమయంలోనే పాఠకుల హృదయాలను ఆయన గెలుచు కున్నారని, దిన పత్రిక ద్వారా తెలుగు బాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, అక్షర యోధుడు రామోజీరావు మృతి రాష్ట్రానికే కాక, దేశానికి తీరని లోటని న్యాయవాది, సామాజిక కార్యకర్త ఐ.సాయిప్రసాద్, ఒకప్రకటనలో తెలిపారు. తనకు తెలిసిన ఎన్నో విషయాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమ పథకాలు వస్తున్నాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో తను ఏర్పాటు చేసిన పత్రికలు ఎంతోమంది జర్నలిస్టులకు మార్గదర్శి గా నిలిచి, ప్రతి మనిషి ముందు చిర స్థాయిగా నిలబడిన ఏకైక వ్యక్తి రామోజీరావు అని సాయి ప్రసాద్ తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

కావలి ఉమెన్ ఫోర్స్

ప్రజాశక్తి–కావలి

ఈనాడు సంస్థల అధినేత , నిర్భయంగా వార్తలనందించిన ., ఎందరికో ఉపాధికల్పించిన రామోజీరావు శనివారం తెల్లవారు జామున అనారోగ్యంతో కన్ను మూయడం ఎంతో విచారకరమని, ఆయన మృతికి కావలి ఉమెన్ ఫోర్స్ తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ ఆయనకు ఘన నివాళులుఅర్పించింది. సాక్షరతా – సారావ్యతిరేక ఉద్యమాల కు ఊపునిచ్చేలా ఈనాడు పత్రిక ద్వారా బాధ్యత వహించారన్నారు. కార్యక్రమంలో శారద, నాగమణి, ప్రభావతి, యశోద, సుజాత, ఫాతిమా , నూర్జహాన్, తదితరులు కావలి కోరారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

భారతీయ మీడియా రంగంలో విప్లమాత్మక మార్పు తీసుకొచ్చిన దార్శనికుడు రామోజీరావు అని టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనల మేరకు మండల టిడిపీ తరపున శనివారం రామోజీ రావు సంతాపాన్ని ప్రకటించారు. భారతీయ మీడియా రంగంలో ఆయన మీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. మీడియా రంగంలో ఆయన ఒక శిఖరం అని అన్నారు. ఇకలేరు అనే విషయాన్ని, జీర్ణించు కోలేక పోతున్నామని తెలిపారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీ రావు మతి బాధాకరమని తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటీవ్ యూనియన్ సభ్యులు బొనిగి ఎనయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేవారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామోజీరావు మరణం దేశాని కే తీరని లోటు అన్నారు. సినీ పరిశ్ర మలో ఎన్నో మైలురాళ్లను అధిగ మించడమే కాకుండా టీవీ (బుల్లి తె ర) రంగంలో తనకంటూ ప్రత్యేకతను చాటు కున్న మహనీయుడు రా మోజీరావు అని కొనియాడారు. ఈటీవీలో ప్రసారమైన పలు సీరియల్స్ కు తాను ప్రొడక్షన్ మేనే జర్ గా పనిచేసినట్లు శీనయ్య తెలిపారు.ఈ సందర్భంగా రామోజీరావు కుటుంబ సభ్యులకు శీనయ్య త న ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

పేద పిల్లలకు భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ప్రముఖ పాత్రికేయులు కందికట్టు. నారాయణ అన్నగారైన కందికట్టు.కోటేశ్వరరావు సతీమణి కీ.శే. కందికట్టు. స్వర్ణలత(జ్యోతి)మూడో వర్ధంతి సందర్భంగా శనివారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా పేద పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు.ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సంయుక్తా సేవాసంస్థ ద్వారా అవకాశం ఉన్నప్పుడల్లా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేస్తున్న నారాయణకి ధన్యవాదాలు తెలిపారు.ఈ రోజు కూడా పేద పిల్లలకు తమ సంస్థ ద్వారా భోజన ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. సందర్భంగా కీ.శే.స్వర్ణ లత పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

మాట్లాడుతున్న మాలకొండారెడ్డి

హైకోర్టు న్యాయవాదికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి

కావలికి చెందిన హైకోర్టున్యాయ వాది పవని శివకుమార్ కావలి నుంచి 8న తిరుపతి దేవస్థానానికి పాదయాత్ర చేప ట్టిన సందర్భంగా శనివారం వారిని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి అభినం దించి, సత్కరించారు. మాలకొండారెడ్డి మాట్లాడుతూ శివకుమార్ గతంలో కావలి నుంచి తిరుపతికి మూడుసార్లు సైకిల్‌పై దర్శించుకున్నారు. హైదరాబాదు నుంచి ఢిల్లీకి శాంతియాత్ర మోటార్ సైకిల్ పై చేపట్టారు. శివకుమార్ ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకుని వచ్చి సాంఘిక సేవా కార్యక్రమాలు చేస్తూ నేడు యువతకు ఆధ్యాత్మిక చింతన నైతిక విలువలు పెంపొందించు కోవడానికి పాదయాత్ర తోడ్పడుతుందని తెలిపారు. హైకోర్టు న్యాయవాది శివకుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో పనిచేస్తూ సామాజిక సేవ, ఆధ్యాత్మిక సేవ కూడా ప్రజలకు అందజేయా లని ఈపాదయాత్ర లక్ష్యమని పేర్కొన్నారు.యువత దీనిని స్ఫూర్తిగా తీసుకొని క్రమ శిక్షణ నైతిక విలువలు ఆధ్యాత్మిక చింతనతో ముందుకుపోవాలని కోరు కున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవని ప్రసాద్, టిమారుతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రుణం తీర్చుకుంటా..

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించిన నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా ప్రతి క్షణం ప్రజల కోసమే క్షేత్రస్థాయి నుంచి పని చేస్తానని నగర ఎంఎల్ఎ డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో ఆయన నగర ప్రెసిడెంట్లతో శనివారం సమీక్ష నిర్వహించారు. నెల్లూరు నగర సమగ్రాభివద్ధిపై వ్యూహాత్మకంగా అడుగులు వేసేందుకు టిడిపి శ్రేణులతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారిన అభివద్ధిని రానున్న కాలంలో ఓ కార్యచరణ ప్రకారం గాడిలో పెట్టేందుకు సమాలోచనాలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాజానాయుడు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు ఉన్నారు.

సముద్ర జీవుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సముద్ర జీవుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాల్సిన అవసర ముందని అదాని కష్ణపట్నం పోర్టు సిఒఒ రాజన్ బాబు వెల్లడించారు.శనివారం అధాని కష్ణ పట్నం పోర్టులో ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అదాని కష్ణపట్నం పోర్టు మెరైన్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన బీ చ్ క్లీనింగ్ కార్యక్రమానికి సిఒఒ రాజన్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడు తూ సముద్ర జలాలను కలుషితం కాకుండా కా పాడుకో వాల్సిన అవసరముందన్నారు. సముద్ర జీవుల ను కాపాడితే ప ర్యావరణం బాగుం డడంతోపాటు మహాసముద్రులు వి లువ భావితరాలకు తెలుస్తుందని రాజన్ బాబు పేర్కొ న్నారు. కార్యక్రమంలో కెప్టెన్ సాహు, గణేష్ శర్మ, వెంకటేష్ భాస్కరన్, ముత్యం జయ రామ్, జునీద్, వివిధ విభాగాలు హె చ్ఓడీలు ఉద్యోగులు ఉన్నారు.

II Judge
Before the Motor Accident Claims Tribubal at Chennai

M.C.O.P.No. 5089 of 2023

G. Pushpalatha, & Others ... Petitioners

Versus

1. C. Yugandhar
2. National Insurance Co. Ltd.,
... Respondents

Notice to 1st Respondent

C. Yugandhar,
No. 17-34-S4-560-304, Karnala Veedhi,
Tirupati, Chittoor District,
Andhra Pradesh - 517 501.

Sir,

Please take notice that the above case has been posted to 08.08.2024 for your appearance, appear in person or through your pleader, failing which the matter will be decided in your absence.

Mr. M.PACHAIYAPPAN, B.A., B.L.,
Counsel for Petitioner, Chennai

జనసేన నేతకు అభినందనలు

నెల్లూరు : ఉప్పటూరుకు చెందినజనసైనికులు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్‌ను శనివారం ఆయన నివాసంలో కలిసి అభినందించారు. వైసిపి వ్యతిరేక ఓట్లు చీలనివ్వం అన్న ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాటను నిలబెట్టి ఎంఎల్‌ఎగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విజయానికి కృషిచేసిన కృషి అబి . నందనీయమన్నారు. వికాస్ శ్రీనివాసులు,పవన్, చైతన్య, జయకష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం నగరంలోని పలు స్కానింగ్ సెంటర్లను అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. శనివారం నగరంలోని ఇమేజ్ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్, నెల్లూరు వాస్క్యులర్ సెంటర్, ఇందిరా స్కానింగ్ సెంటర్లను అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా స్కానింగ్ సెంటర్లల్లో పిసి, పిఎన్‌డిటి యాక్టు అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేర మన్నారు. ప్రభుత్వ నియ మని బంధనలకు విరు ద్ధంగా స్కానింగ్ నిర్వహిం చినా, లింగ నిర్ధారణ ఫలితాలు వెల్లడించినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిమో బి.శ్రీనివాసరరావు, డిప్యూటి డిమో కె.కనకరత్నం పలువురు సిబ్బంది పాల్గొన్నారు.